అందుబాటులో జీలుగ విత్తనాలు

బెజ్జూర్, మే 22 : 60 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏడీఏ రాజుల నాయక్ తెలిపారు. అవసరమైన రైతులు ఏఈవోలను సంప్రదించాలన్నారు. ఆధార్, పట్టా పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను అందించి మొబైల్ నంబర్‌ను ఇవ్వాలని తెలిపారు. 30 కేజీల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. 30 కేజీల బస్తాకు రూ.1116 రూపాయలు ఉంటుందన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్, మే 22: కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కాలనీలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్ట ణ ఏఈ కమాలాకర్ తెలిపారు. పట్టణంలోని మేరాజ్ మసీదు, ధోబిఘాట్, ఎల్‌బీఎస్ మా ర్కెట్ ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. లైన్ మెయింటనెన్స్ పనులు, ట్రీ కటింగ్ పనులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మందమర్రిలో..

మందమర్రి రూరల్, మే 19: బొక్కలగుట్ట లైన్‌లోని మందమర్రి మార్కెట్ ఏరియా, దీపక్ నగర్, శ్రీపతి నగర్, పాలచెట్టు, దొరల బంగ్లా, పులిమడుగు, బొక్కల గుట్ట, కోటేశ్వర రావు పల్లె పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మల్లేశం ఆదివారం తెలిపారు. మరమ్మతులతో పాటు తీగల కింద చెట్ల కొమ్మలు తొలగిస్తామని తెలిపారు.

బుక్ రైటర్‌గా మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు

సతీశ్

ఆసిఫాబాద్ టౌన్, మే 22 : రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ హైదరాబాద్ నిర్వహించే వర్క్ షాపునకు ఆసిఫాబాద్ తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు సతీశ్ ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పీజీటీ బయాలజీ టీచర్‌గా పని చేస్తున్న సతీశ్ ఈ నెల 23 నుంచి 27 వరకు జరిగే వర్క్‌షాప్‌లో హైస్కూల్ జీవశాస్త్ర టెక్ట్స్ బుక్, అకాడమిక్ స్టాండర్డ్స్ క్వశ్చన్ బ్యాంక్ రూపొందించడంలో పాల్గొననున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.

NT-327722-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

• తరగతులు ప్రారంభంలోగా పూర్తి చేయాలి • మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య

లక్షెట్టిపేట : గాంధీనగర్‌లో పనులు పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య

బెజ్జూర్ : సూచనలు చేస్తున్న ఐకేపీ పీడీ సురేందర్ రెడ్డి

లక్షెట్టిపేట, మే 22 : పాఠశాలలో నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని తరగతులు ప్రారంభంలోగా పనులు పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందిని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఆదేశించారు. లక్షెట్టిపేట పట్టణంలోని మోదెల, గాంధీనగర్‌తో పాటు మండలంలోని కొత్తపల్లి, బలరావుపేట గ్రామాల్లోని అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాలల్లో కొనసాగుతున్న నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు ఈ నెలాకరుకల్లా పనులు పూర్తి చేసి పాఠశాలను అప్పగించాలన్నారు. పాఠశాలలు పునఃప్రారంభంలోపు అన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందజేయనున్న స్కూల్ యూనిఫాంల కుట్టు మిషన్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట మండల విద్యాధికారి కాసుల రవీందర్, సీఆర్పీ సురేశ్ ఉన్నారు.

జూన్ 12 లోపు పనులు పూర్తి చేయాలి

బెజ్జూర్, మే 22 : అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలకు అందించడంతో పాటు మౌలిక వసతులు మరుగు దొడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలు పూర్తి చేయాలని ఐకేపీ పీడీ సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బెజ్జూర్‌లోని ఐకేపీ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపికైన స్కూళ్లలో చేపట్టిన నిర్మాణ పనులను జూన్ 12 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా స్వయం సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులపై ఏపీఎం మోహన్‌లాల్‌తో పాటు ఎంపీవో రమేశ్‌రెడ్డి పర్యవేక్షించాలని ఆదేశించారు. గిరిజన ఏకోపాధ్యాయ పాఠశాలలు కుకుడ, బూరుగూడ తదితర పాఠశాలల్లో ఖాతాలు తెరిపించేలా ఎస్ఈఆర్‌పీ భిక్షమయ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పొరెటి శ్రీదేవి, ఏపీడీ రామకృష్ణ, డీపీఎం అన్నాజీ ఏపీఎం మోహన్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన నర్సరీల ద్వారా మెరుగైన ఆదాయం

• ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

నర్సరీని పరిశీలిస్తున్న ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కుష్బూ గుప్తా

కాగజ్‌నగర్, మే 22: ఉద్యాన నర్సరీల ద్వారా మెరుగైన ఆదాయం పొందడంతో పాటు గిరిజన రైతులకు, దినసరి కూలీలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మండలంలోని జంబుగాంలో నిర్వహిస్తున్న ఉద్యాన నర్సరీ, హెచ్ఎన్‌టీసీ శిక్షణ కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉద్యాన నర్సరీల మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. నర్సరీలోని మామిడి, జామ, సపోట పండ్లు, అలంకరణ మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఐటీడీఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి సందీప్, అధికారులు సుధీర్ కుమార్, సాయిరాజ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

దండేపల్లి, మే22: దండేపల్లి మండలంలోని తానిమడుగు, కుందేళ్లపహాడ్ అంగన్‌వాడీ కేంద్రాలను లక్షెట్టిపేట సీడీపీవో రేష్మా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది ఉన్నారు.

ఆఖరి గింజ వరకు కొంటాం

• మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్

నస్పూర్, మే 22 : మంచిర్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుంచి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 286 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 15839 మంది రైతుల వద్ద నుంచి 1,05026 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేసి రూ.122.03ను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతుల కోసం కేంద్రాల్లో నీడ, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన రైసు మిల్లులకు కేటాయించిన మేరకు తరలించనున్నట్లు తెలిపారు.

బీజేపీతోనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యం

• బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్

మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడెం నగేశ్

ఆసిఫాబాద్ టౌన్, మే 22 : దేశ ఆర్థికాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన ప్పటికి ఎక్కడ కూడా ఓటరు వాటికి లోనుకాలేదన్నారు. ఈ సమావేశంలో నియోజవర్గ ఇన్‌చార్జి కొట్నాక విజయ్ కుమార్,జిల్లా ఉపాధ్యాక్షుడు కాండ్రే విశాల్, ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, నాయకులు ప్రసాద్ గౌడ్, విలాస్ ,సత్యనారాయణ, పెంటయ్య, ప్రహలాద్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో కేంద్ర బృందం పర్యటన

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు

జన్నారం, మే 22 : జన్నారం మండలంలోని తిమ్మాపూర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర బృందం అధికారులు సురేంద్ర స్వరూప్, భిజ్ఞరాజ్ మిశ్రా, విశాల్ దండక్, నిఖిల్‌జాన్, శివమ్ శిక్షణలో భాగంగా బుధవారం పరిశీలించారు. మహిళా సంఘాల వివరాలు, తీసుకున్న రుణాలు, చెల్లింపుల వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో అందిస్తున్న వైద్య సేవలపై డాక్టర్ ఉమశ్రీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల సంఖ్య, వారికి అందిస్తున్న పౌష్టికాహారం ఆహారం వివరాలు తెలుసుకున్నారు. సాగునీరు, తాగునీరు, విద్య,పల్లె ప్రకృతి వనం, డంప్ యార్డు, శ్మశాన వాటిక, నర్సరీల పరిశీలనతో పాటుగా గ్రామంలో మౌలిక వసతులపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రమేశ్, కార్యదర్శి లావణ్య, మాజీ సర్పంచ్ జాడి గంగాధర్, జాడి వెంకట్, స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు

అట్రాసిటీ కేసులో విచారణ

సాక్షులను విచారిస్తున్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

మందమర్రి రూరల్, మే 22: కులం పేరుతో దూషించిన మహిళపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన ఘటన మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 18న సాయంత్రం మందమర్రి మండలం సారంగపల్లికి చెందిన అక్కపాక శంకర్‌ను అదే గ్రామానికి చెందిన చంద్రకళ మందమర్రి పాల చెట్టు వద్ద కులం పేరుతో దూషించడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా బుధవారం బెల్లంపల్లి ఏసీపీ సంఘటన స్థలాన్ని సందర్శించి సాక్షులను విచారించారు.

ఆర్థిక సహాయం

దహెగాం, మే 22 : మండలంలోని కొంచవెల్లికి చెందిన గౌరి అనిల్ ప్రమాదవశాత్తు గాయపడి ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన బెజ్జూర్ మాజీ జడ్పీటీసీ పాల్వాయి సుధాకర్ రావు రూ.5 వేలు పంపించారు. బుధవారం స్థానిక సామాజిక కార్యకర్తలు చప్పిడి ప్రకాశ్, చౌదరి గుండయ్య బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రౌతు గణపతి తదితరులు పాల్గొన్నారు.

కిరాణా వ్యాపారులకు నోటీసులు

వ్యాపారులకు నోటీసులు జారీ చేస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ

భీమారం, మే 22 : భీమారం మండల కేంద్రంలో బుధవారం ముగ్గురు కిరాణా వ్యాపారులకు ఎక్సైజ్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. నాటు సారా తయారీదారులకు బెల్లం విక్రయిస్తున్నారని గతంలో 10 మందిని బైండోవర్ చేయగా పద్ధతి మార్చుకోలేదన్నారు. బుధవారం దత్తశ్రీ కిరాణం శ్రీనివాస్‌కు, వర్షిత కిరాణం తిరుపతికి, మరో వ్యాపారి వోజ్జల శ్రీనివాస్‌కు నోటీసులు జారీ చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ తెలిపారు. మళ్లీ విక్రయాలు చేపడితే కేసులు నమోదు చేస్తామన్నారు. గుడుంబా తయారీకి సామగ్రి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ వెంట సిబ్బంది రాజేంద్రప్రసాద్, మహేశ్, రాకేశ్, దినేశ్, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఆసిఫాబాద్ టౌన్, మే 22 : జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్ గోండు గూడకు చెందిన క్రుసంగే సాయికుమార్ మంగళవారం రాత్రి ఇంట్లో ధూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సాయికుమార్ మద్యానికి బానిసై తిరుగుతుండడంతో మృతుడి తల్లి గంగు బాయి మందలించడంతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సీఐ సతీశ్ తెలిపారు.

ఆదాయపు పన్ను రిటర్న్స్ సవరణకు అవకాశం

రెబ్బెన, మే 22 : సింగరేణి ఉద్యోగులకు ఆదాయపు పన్ను రిటర్న్స్ సవరణకు ఆదాయపు పన్ను శాఖ అవకాశం కల్పించినట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిఫండ్ పొందిన ఉద్యోగులు సరైన పత్రాలు సమర్పించి సరి చేసుకోవటం కోసం ఆదాయపు పన్నుశాఖ ఒక అవకాశం కల్పించిందన్నారు.

శంకరన్న, రాజన్నకు నివాళి

చిత్రపటానికి పూల మాలలు వేస్తున్న రంజిత్

లక్షెట్టిపేట, మే 22 : పట్టణంలోని ముల్కల్లగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో కామ్రేడ్స్ పోతు శంకర్, రాజన్నల 3వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. వారి చిత్రపటాలకు ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకుడు దుంపల రంజిత్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రంజిత్ మాట్లాడుతూ జన్నారం మండలానికి చెందిన ఇద్దరు నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పేదల భూములు, సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు లక్ష్మి, పోషవ్వ, మల్లవ్వ తదితరులున్నారు.

యువకులకు క్రికెట్ కిట్ అందజేత

క్రికెట్ కిట్ అందజేస్తున్న నాయకులు

దండేపల్లి, మే 22 : దండేపల్లి మండలంలోని తాళ్లపేట యువకులకు స్థానిక ఎంపీటీసీ కంది హేమలత-సతీశ్ క్రికెట్ కిట్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో మరింత రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రికెట్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంది హేమలత, సతీశ్, నాయకులు కాంతారావు, సాదిక్, నజీర్, జాఫర్‌ఖాన్, నర్సయ్య, స్వామి, లచ్చన్న, చంద్రయ్య, యూత్ సభ్యులు ఉన్నారు.

పశువైద్యశాలను తనిఖీ

దండేపల్లి, మే 22 : దండేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్యశాలను బుధవారం జిల్లా పశువైద్య-పశు సంవర్ధకశాఖ జిల్లా అధికారి వై.రమేశ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పశువుల్లో జబ్బు వాపు, గొంతు వాపు, చిటుకు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ఈ నెల 31 వరకు టీకాల కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ధన్‌రాజ్, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

హాజీపూర్, మే 22 : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య గ్రామ పంచాయతీల కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధిహామీ పనిచేసే స్థలంలో కూలీలకు తాగునీరు, నీడ వసతితో పాటు ప్రథమ చికిత్స కిట్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కూలీకి 300 కూలీ వచ్చే విధంగా పనులు కల్పించాలన్నారు. నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలని సూచించారు. గ్రామంలో చెత్తా చెదారం తొలగించాలని సూచించారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

కౌటాల, మే 22 : కౌటాల మండల సర్వసభ్య సమావేశానికి బుధవారం ఎంపీపీ బసార్కార్ విశ్వనాథ్‌తో సహ ప్రజా ప్రతినిధులు (ఎంపీటీసీలు) హాజరు కాకపోవడంతో సమావేశాన్ని ఎంపీడీవో అబ్దుల్ నస్రుల్లాఖాన్ వాయిదా వేశారు. మండలంలో మొత్తం పది మంది ఎంపీటీసీలుండగా గుండాయిపేట ఎంపీటీసీ ఇటీవల చనిపోయారు. బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి కన్నెపల్లి ఎంపీటీసీ దుర్గం మోతీరాం ఒక్కరే హాజరయ్యారు. మధ్యాహ్నం 12.10 నిమిషాలకు మిగతా ఎంపీటీసీలు రాని కారణంగా సర్వసభ్య సమావేశం వాయిదా వేశామని, మళ్లీ నిర్వహించేలా తేదీని ప్రకటిస్తామని ఎంపీడీవో నస్రుల్లాఖాన్ తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు కూడా అంతంత మాత్రంగానే హాజరయ్యారు.

గడ్డి వాము దగ్ధం

దహెగాం, మే 22 : మండల కేంద్రానికి చెందిన రఘోత్తం గడ్డి వాము బుధవారం ప్రమాదశాత్తుకాలిపోయింది. బాధితుడి వివరాల ప్రకారం గడ్డి వాముకు ప్రమాద వశాత్తు నిప్పంటుకోగా గ్రామస్తుల సాయంతో మంటల ఆర్పేందుకు ప్రయత్నించాడు. అప్పటికే పూర్తిగా కాలి బూడిదయింది. అనంతరం మంటలు వ్యాప్తి చెందకుండా స్థానికుల సాయంతో మంటలను ఆర్పి వేశారని బాధితుడు రఘోత్తం తెలిపాడు.

కంపోస్ట్ ఎరువు తయారీ ప్రక్రియ కొనసాగించాలి

పంచాయతీ కార్యదర్శికి సూచనలిస్తున్న డీపీవో

జైపూర్, మే 22: కంపోస్టు ఎరువు తయారు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని జిల్లా పంచాయతి అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ముదిగుంట గ్రామపంచాయతీలో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్‌లను సందర్శించి కంపోస్ట్ పిట్‌లో కంపోస్ట్ ఎరువును తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలో నిత్యం పారిశుధ్య పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సురేశ్, జైపూర్ పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలుడికి బీర్ల విక్రయం..

వైన్స్‌లో బీర్లు కొనుగోలు చేస్తున్న మైనర్ బాలుడు తీసుకెళ్తున్న బాలుడు

భీమారం మండల కేంద్రంలోని స్థానిక వైన్స్‌షాప్ నుంచి బుధవారం మధ్యాహ్న ం మైనర్ బాలుడు బీర్లను కొనుగోలు చేసి తీసుకెళ్లే దృశ్యాలు నమస్తే కెమెరాకు చిక్కాయి. 18 సంవత్సరాలకు తక్కువ వయస్సున్న వారికి మద్యం విక్రయించవద్దనే ప్రభుత్వ నిబంధనలున్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా వైన్స్‌షాపుల నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మైనర్లకు మద్యం విక్రయించకుండా చూడాలని, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

-మంచిర్యాల స్టాఫ్ ఫొటోగ్రాఫర్

జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేస్తున్న మండల విలేకరులు

బెజ్జూర్, మే 22 : కాగజ్‌నగర్ పట్టణంలో ఈ నెల 20న ఆదాబ్ హైదరాబాద్ పత్రికా విలేకరి అంగల తిరుపతిపై మైనింగ్ వ్యాపారి కలీం దాడి చేయడంపై బెజ్జూర్ మండల విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్ కార్యాలయంలో ఆర్ఐ అచ్యుత్ రావుకు వినతి పత్రం అందజేశారు. తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లోను వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రీరాంమోహన్, బొజ్జు మహేశ్, రాచకొండ మహేందర్, రాచకొండ నాగేశ్, దుర్గం దేవాజీ, సామల తిరుపతి, కనికుట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి : డీటీఎఫ్

కాగజ్‌నగర్, మే 22: కాగజ్‌నగర్ పత్రిక విలేకరిపై దాడి చేయడం అమానుషమని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం విస్తారు డిమాండ్ చేశారు. అక్రమంగా మట్టి తవ్వకాలపై వార్త సేకరణ కోసం వెళ్లిన విలేకరిపై దాడి చేయడం సరికాదన్నారు. ప్రకృతి వనరులు దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

• తహసీల్ కార్యాలయాల ఎదుట బీజేపీ శ్రేణుల నిరసన • తహసీల్దార్లకు వినతి పత్రాలు

దండేపల్లి, మే 22 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక సన్నవడ్లకు మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని బీజేపీ నాయకులు బుధవారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. రైతులు పండించిన సన్న వడ్లతో పాటు దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, నాయకులు రవీందర్, అశోక్, శ్రీనివాస్, సురేందర్, లక్ష్మీనారాయణ, సంతోష్, తదితరులు ఉన్నారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్, మే 22: వరి ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చెన్నూర్‌లోని తహసీల్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ నాయకులు మోర్ల శంకర్, బత్తుల సమ్మయ్య, శివకృష్ణ, వంశీ, కమ్మల శ్రీనివాస్, కేవీఎం శ్రీనివాస్, తుమ్మ శ్రీపాల్, తలారి రాజు, మాణికరౌతు శంకర్, రాజశేఖర్, జాడి పోచన్న, దాసరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట మండలంలో..

కాసిపేట, మే 22 : కాసిపేట తహసీల్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు నిరసన తెలిపి ఎంఆర్ఐ సులోచనకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు నగారపు ప్రసన్న, రెడ్డి బాలరాజ్, ఉపాధ్యక్షుడు బాకి కిరణ్, పెద్దపల్లి శంకర్, నాయకులు ఉడుతల శ్రీనివాస్, బాలు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్ మండలంలో..

తాండూర్, మే 22 : తాండూర్ తహసీల్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తాండూర్ మండల అధ్యక్షుడు

చెన్నూర్ : తహసీల్దార్‌కు వినతి ప్రతం ఇస్తున్న బీజేపీ నాయకులు

దండేపల్లి : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దూడపాక భరత్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కేశెట్టి విజయకుమార్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, తుకారాం, రామ గౌని మహీధర్ గౌడ్, మండల ఇన్‌చార్జి మద్దెర్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు పుట్ట కుమార్, మండల కార్యదర్శి సిద్ధం మల్లేశ్, మండల నాయకులు ఉప్పుట్ల దుర్గ చరణ్, తుపాకుల చంద్రయ్య, ధర్మరాజుల రమేశ్, బీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి మండలంలో..

వేమనపల్లి, మే 22 : వేమనపల్లి తహసీల